# మారాల్సింది ఎవరు?!

డా॥ మంతెన సూర్యనారాయణరాజు

ఆ పెద్దాయనని చూస్తుంటే ఎనభై ఏళ్ళుంటాయి. పట్టులాల్చీమీద ఖద్దరుది అంచుల లుంగీ పంచెకట్టి పార్కుని ఆనుకుని వున్న సిమ్మెంటు చప్టామీద నిద్రపోతున్నాడు. మర్రిచెట్టు నీడ, చల్లని గాలికి వళ్ళు తెలీకుండా కునుకుపట్టినట్టుంది. చాలా మంది అతనిని గమనిస్తూ తమకు పట్టనట్టు ఎవరి తోవన వాళ్ళు వస్తూ పోతూ వున్నారు. అరగంట సుఖ నిద్ర పోయాక లాల్చీ జేబులోని కళ్ళజోడు తీసి పెట్టుకుని ఆవులిస్తూ లేచాడు. దూరం నుంచి అతనిని గమనిస్తున్న సీతమ్మ అనే స్త్రీ దగ్గరకు వచ్చింది.

"బాబాయి గారూ! ఈ టైంలో మీరిక్కడ పడుకోవడమేంటి, పగలు పన్నెండు గంటలు దాటుతోంది. నెత్తిన ఎండ చుర్రుమనిపిస్తుంటే మీరిలా! అవును మీకు వెనకా ముందూ ఎవరూ లేరా! మీ పేరేమిటి?" అని కుతూహలంగా అడిగింది.

లేని నవ్వును ముఖాన పులుముకుంటూ ఆ ముసలాయన "అదేవిటమ్మా! ముందు నువ్వున్నావు. వెనక బొండాలమ్మే వాడికి ఇరవైనోటు ఇవ్వబోయింది. నువ్వొద్దమ్మా నేనిస్తాను అని పదిహేను రూపాయలు వాడి చేతిలోపెట్టాడు. బొండాలమ్మే వాడు, కిట్టదు సార్!కనీసం మరో రూపాయి ఇప్పించండి, అనగానే మరో రూపాయి తీసి వాడికిచ్చాడు. జేబులోంది ముక్కుపొడం డబ్బా తీసి చిటికెడు పీలుస్తూ "నువ్వేంటమ్మా! ఈ వేళప్పుడిక్కడికి వచ్చావు. ఆడ కూతురువి" అని ప్రశ్నించాడు ఆమెను.

సంశయించకుండా ఆమె "మా మనవడు ఈ పక్కనున్న కాన్వెంటులో చదువుతున్నాడు. పన్నెండున్నరకు బెల్ కొడతారు. వాణ్ణి తీసుకెళ్ళి అన్నం పెట్టి దగ్గరుండి తిరిగి తీస్కొచ్చి స్కూల్లో విడుస్తాను. నా పేరు సీతండి బాబాయ్ గారూ!"

"బాగుందమ్మా నీది మనవడి సేవన్నమాట. పిల్లల్ని పెంచి పెద్ద చేసేకన్నా ఆవుల్ని మేపి వాటి బాగోగులు చూస్తే కమ్మటి పాలిస్తాయి. చెట్లని పెంచితే నీడనిస్తాయి. బిడ్డల్ని మాత్రం నమ్మకూడదమ్మా! బతి హాయిగా నీడనిచ్చే చెట్టుంది.నా పేరడిగావు కదూ వాసు దేవరావు" అన్నాడు తన సహజ చమత్కార ధోరణితో.

అమ్మో ఈ పెద్దాయనలో సెన్స్ ఆఫ్ హ్యూమరు బాగానే వుంది అని మనసులో అనుకుంది. "రండి అలా వెళ్ళి మీరో టీ నేనో టీ, కొబ్బరి బొండం నీళ్ళు తాగుదాం! అక్కణ్ణుంచి మీరు రమ్మంటే మీ ఇంటి కొచ్చి మిమ్మల్ని అక్కడ దిగవిడిచి వెళతాను" అంది ఆ మధ్య వయస్కురాలు.

లేచి సిమ్మెంటు చప్టామీద పరుచుకున్న తుండు దులుపుకుంటూ "నడు అయితే" అని దాన్ని భుజం మీద వేసుకుని ఆమెను అనుసరించాడు. ఇద్దరూ అంగడి వాడిచ్చిన స్ట్రాలతో చెరో కొబ్బరిబొండాం నీళ్ళూ తాగారు. తన చిన్న పర్సుతీసి ఆమె కొబ్బరి కున్నంత కాలం పెద్దరికం వస్తే ఎవరిపనైనా నరకమే ననుకో!" అని కాసేపు ఆగాడు.

సీతమ్మ రెండడుగులు ముందుకు వేసింది. తనూ ఆమెను అనుసరిస్తూ "తల్లీ వీళ్ళు బ్రతికున్నంతకాలం ఈ ముసలాళ్ళెప్పుడు చస్తారు. మిగిలిన ఆస్తి ఎప్పుడు పంచి తగలడతారు అని మన చావుకోసం తపిస్తారే గాని మనం తింటున్నామో లేదో పట్టించుకోరు. నా భార్య బ్రతికున్నరోజుల్లో అది నాకెంత చాకిరీ అయినా చేసేది అది కాలం చేశాక నా బ్రతుకు తెగిన గాలిపటంలాగా అయిపోయింది. ఈ ఊళ్ళో మూడోవాడి పెళ్ళాం అదే కోడలు వుంది. రెండోసారి టీ అడిగితే విసుక్కుంటుంది. ఏ హోటల్కెళ్ళైనా తాగ్గూడదేవిటి? ఆ రూపాయలూ కలిసిరావాలి. ఎలా చెప్పమ్మా! నాకు

చావు రాకుండా వుంది. ఏం చేయమంటావు. బలవంతపు చావు చస్తే మళ్ళీ జన్మఎత్తి శేషఖర్మ అనుభవించాలి గదా!'' అన్నాడు.

దూరంగా కాన్వెంటు బెల్ వినిపిస్తే... సీతమ్మ ''బాబాయి గారూ! ఏమనుకోకండి నే వెళ్ళాలి. మా మన వడు మళ్ళీ నాకోసం అక్కడ కలదిరుగుతాడు. పైగా వాడు కొడుకు బిడ్డ. మా కోడలు ఆఫీసుకు వెళుతుంది. రాత్రి ఎప్పుడో వస్తుంది''

''అయితే మీ ఆయన ఏం చేస్తుంటాడు? లేడా! చూస్తే పుణ్యస్త్రీలాగే అవుపిస్తున్నావు'' అన్నాడు.

ఆమె కంట నీరు పెట్టుకుంటూ ''ఏం చెప్పమంటారు బాబాయిగారూ! ఆయన నాతో పదేళ్ళు కాపురం చేశాక నన్ను వదిలి మరో ఆమె మెళ్ళో పుస్తెలు కట్టారు. అందుకు కారణం నా తండ్రి ఇస్తానన్న కట్నం ఇవ్వక పోవడమే నాకు మిగిలిందల్లా ఒక్క ఈ కొడుకే! వాడి పెళ్ళాం మహా ముదురు. ఇంటెడు చాకిరీ నాతో చేయిస్తుంది. ఖాళీగా వుంటే అత్తా బట్టలు ఉతకమం టుంది. ఆదమరిచి మధ్యాహ్నం కునుకు తీద్దామంటే ఈ మనవడి లంపటం ఒకటి పెట్టింది. ఈ బుజ్జిగాడంటే నాకు పంచ ప్రాణాలనుకో'' అంది సీతమ్మ.

''కోర్టు కెళ్ళలేదా నువ్వు'' అని తిరిగి ప్రశ్నించాడు వాసుదేవరావు.

ఆమె వెంటనే ''బాబాయి గారూ! చట్టరీత్యా ఆయన గారింకేవో దొంగ కారణాలు కోర్టుకు చూపెట్టబట్టే విడా కులు మంజూరు చేసింది. పిల్లాడికి చదువు మాత్రం ఆయనే చెప్పించేలా ఏర్పాటు చేయించింది. నాకు మను వర్తి కింద నెలకి ఐదు వందలు పంపిస్తారు. అది నా అనారోగ్యానికే చాలదు. పెళ్ళాం చాటున నా కొడుకు అప్పుడప్పుడూ తృణమో పణమో ఇస్తుంటాడు. వస్తా నండి! ఎండలో వెడుతున్నారు జాగ్రత్త! ఆ రుమాలు నెత్తిమీద వేసుకువెళ్ళండి'' అంది.

అలాగే అని అతను ఇంటివైపు, ఆమె కాన్వెంటు వైపు బయల్దేరారు.

ఇంటికి తిరిగొచ్చిన మావగారు వాసుదేవరావుకి కోకిల అన్నం, కూరలు పెరుగూ అన్నీ టేబుల్ మీద పెట్టింది. ప్లేటులో అన్నం కూరలు వడ్డించాకా ''ఈ దిక్కుమాలిన ఎండలో ఎక్కడని తిరుగుతున్నారు. హాయిగా మీ అబ్బా యిని వీల్‌ఛైర్ కొనిమ్మని ఏ జపమాలో తిప్పుకుంటూ రామనామ జపమో, శివనామ జపమో చేసుకోకూడదూ! అప్పుడు పుణ్యం పురుషార్థం రెండూ దక్కుతాయి గదా!'' అంది.

> ## మనసే సర్వం
>
> చూపు మూగదైపోతే
> అది సేకరించిన వివిధ దృశ్య విశేషాలను
> గొంతుతో నివేదించుకోలేదు.
> అప్పుడు గొంతులో నుంచి మాట పెకలదు.
> అంటే దానికి కూడా మూగతనం వస్తుందన్నమాట.
> ఒక్కొక్కమాటు కన్నూ మూగదవుతుంది.
> ఏమనాలో తోచక
> రెప్పలను టపటపా కొట్టుకుంటుంది.
> మరి చెవి మూగదైనప్పుడు
> అది కాస్త తెలివైనదయితే
> ఎదుటివాళ్ళు పలకరిస్తుంటే తాను వింటున్నట్టు
> అభినయిస్తుంటుంది.
> అప్పుడప్పుడు చేతివేళ్ళకు మూగతనమొస్తుంది.
> అటు మంచుగడ్డను ముడుతున్నా
> ఇటు నిప్పు కణికను తడుతున్నా
> అవి స్పర్శ అందుకున్న సంతృప్తిని
> ప్రకటిస్తుంటాయి.
>
> డా॥ సి.నారాయణరెడ్డి

అన్నం కలుపుకుంటూ నెయ్యి వంపుకుని వాసుదేవ రావు ''గుడ్డొచ్చి పిల్లని వెక్కిరించిందని ముగ్గురు కొడు కుల్ని, ఇద్దరి కూతుళ్ళని కని పదిహేను ఎకరాల ఆసామిని ఆ మాట నీతో చెప్పించుకోకపోతే మరి నాకు తెలీదులే!'' అన్నాడు.

మావగారి మాటలకి కోకిలకు కోపం ఎక్కువయ్యింది. ''అన్నీ అక్కడే పడేశాను. ప్రక్కన గిన్నెలో చల్లపులు సుంది. టీవీలో 'దంపుడు మహాలక్ష్మి' సీరియల్ చూస్తు న్నాను. మళ్ళీ కోకిలా అంటూ అరవకండి'' అంది వెళ్తూ.

అమ్మయ్య ఇది దగ్గరలేకుండా వుంటే రెండు ముద్దలు నోట్లోకి ఎక్కువగా వెళ్తాయి వాసుదేవరావు తనలో తాను అనుకున్నాడు. మంచి నీళ్ళకోసం ఎక్కడ పిలుస్తాడోనని ఫ్రిజ్‌లోది సీసా తీసుకొచ్చి నీళ్ళ గ్లాసు పక్కన పెట్టి వెళ్ళింది కోకిల. నాలుగు ముద్దలు తినేసి బ్రేవ్‌మంటూ త్రేన్చాడు. తన గదిలోకి వెళ్ళి ఈజీ ఛైర్‌లో జేరగిల

## 'చె'దో రంగం

వికృత వదనంపై
నకిలీ నవ్వులు పులుముకుంటూ
నెరసిపోయిన తలవెంట్రుకలకు
కృత్రిమ రంగులు వేసుకుంటూ
నీతి-నిజాయితీలని పిచ్చికుక్కల్ని ఏసి
నియమ నిబంధనలనే రాళ్ళతో
కొట్టి-కొట్టి చంపుతూ
స్వార్థం, దగా మోసాల్ని
లౌక్యమని చెప్పి
సమాజంలో గుర్తింపుని, గౌరవాన్ని పొందేవాడే
నేడు, తెలివైనవాడు.
ఎన్ని కుంభకోణాలు చేశాడన్నది
ముఖ్యంకాదు.
ఎన్నిసార్లు ఎన్నికలు గెలిచాడు
ఎన్ని తడవలు అధికారంలో ఉన్నాడు
అన్నదే ముఖ్యం
ఎన్ని బ్యాంకులు దోచాడన్నది అనవసరం
ఎన్ని వందలకోట్లు సంపాదించాడన్నదే
అసలు సిసలు ఖ్యాతి
ఇరవై ఒకటవ శతాబ్దపు
ఈ పరమపదసోపాన క్రీడలో
సామాన్యులు, అమాయకులు, నిజాయితీ
పరులందరు
అందలం ఎక్కేవాడికి, త్రొక్కబడుతూ
పైకెక్కడానికి ఉపయోగపడుతున్న నిచ్చెనలే
నీతి-నియమాలు, చట్టం-న్యాయం అనే
సరీ-సర్పాలు అక్కడక్కడ బుసకొడుతున్నా
కర్మసిద్ధాంతం అనే నాదస్వరం ఊదగానే
తన్మయత్వంతో తలలూపుతూ
సంప్రదాయాల బుట్టల్లోకి దూరి
తోకలు ముడచుకుంటున్నాయి
ఇంకా ఒకటి-రెండు మిగిలితే
ఓట్ల గారడీవాడు ఆడించి-పట్టి
నోట్ల సంచుల్లో బంధించి
తీసికెళ్తున్నాడు
క్రెడిట్ కార్డు, సెల్‌ఫోన్ నంబరు, ఇన్నోవాకారు
ఇవే- నేడు వ్యక్తికి
నిజమైన గుర్తింపులు
భయము-భక్తి, సిగ్గు-మొగ్గలు వీడి
అడ్డంగా సిరులు సంపాదించువాడే
నవభారత ప్రజాస్వామ్య చదరంగంలో
విజయుడు! వివేకి! వందనీయుడు!

**రవి ఠాకూర్**

బడ్డాడు. ఓపిగ్గా కాస్సేపు పేపర్ చదివాడు.

జేబులు తడుముకున్నాడు వాసుదేవరావు. చిల్లర రూపాయి బిళ్ళ దొరికింది. అది అతగాణ్ణి వెక్కిరిస్తున్న ట్లుగా 'ఏం నీకు నేను చాలనా' అన్నట్టు అది తన కోడలికి మల్లే తిప్పుకుంటూ తైతక్కలాడింది. 'ఇలా ఒక పర్యా యం రా కోకిలా' అంటూ పిలిచాడు.

స్వరం పెంచి ''నేనుమీకు ఎన్నిసార్లు చెప్పాలి. టీ.వీలో సీరియల్ సీరియస్‌గా చూస్తున్నప్పుడు ఇందాక చెప్పానుగా డిస్టర్బ్ చేయొద్దని. రోజు రోజుకీ మీ సలపరింపు మరీ ఎక్కువైపోతూంది. ముగ్గురు కొడుకుల్ని కన్నప్పుడు పై వాళ్ళిద్దరూ విదేశాల్లో తగలడాలా! పోనీ కూతుళ్ళున్నా ఒకత్తి ఢిల్లీ, మరొకత్తి తివేంద్రంలో అఘోరించాలా! చస్తున్నాను మాయదారి పీడతో, ఇదెప్పుడు విరగడౌతుందో! నేను రాను మీకంతకా చెప్పేదుంటే చనిపోయిన అత్తయ్య ఫోటోతో వెళ్ళబోసుకోండి'' అంటూ దులిపింది.

''అదికాదమ్మా! తోట తాలూకు అమరకం డబ్బు పదివేల రూపాయలు పంపుతానన్నాడు రామ్మూర్తి అది అడుగుదామని పిల్చా'' అన్నాడు.

ఉవ్వెత్తున లేచి వస్తూ ''అంటే ఏమిటి మీ ఉద్దేశం.

వాడు పంపితే నేను తీసుకొచ్చి ఇవ్వననా'' అని నిలదీసింది. ఇంక ఆమెతో ఆర్గ్యుమెంటు చెయ్యడం అనవసరమనుకుని మాట్లాడకుండా పేపరు గుండెలమీద వేసుకుని కునుకు తీయసాగాడు.

రాను రాను వాసుదేవరావుకి ఒంటరితనం భావనను అధిగమించగలగడం చాలా కష్టంగా అనిపించసాగింది. నగరాలలో నేడు డెబ్బై నుండి ఎనభై ఐదు ఏళ్ళ మధ్య వయస్కులకు స్వంత ఆస్తిపాస్తులున్నా అందులో డెబ్బై ఒక్కశాతం దాకా స్వావలంబన కుంటుపడుతున్న మాట సత్యం. వారి వారి సంతానం పేరుకుపోషిస్తున్నట్లు అగు పిస్తున్నా నిత్యం వృద్ధుల స్థితి ఘోరాతి ఘోరంగానే వున్న దని చెప్పాలి. దూరదేశాల్లో, రాష్ట్రాల్లో వున్న సంతానంతో మనవలతో, ఇంటర్‌నెట్ల ద్వారా, ఫోన్ల ద్వారానో నిత్యం మాట్లాడుతున్నప్పటికీ దూరబారాన వున్నామన్న దిగులు జీర్ణించుకోవడం కష్టమనిపించక మానదు.

బిడ్డల్ని కన్న తల్లిదండ్రులు కొడుకులకు, కోడళ్ళకు, అల్లుళ్ళకు, కూతుళ్ళకు ఒదిగి ఉండాల్సిన ఆవశ్యకత నేడెంతగానో అగుపిస్తున్నది. కొంత వరకూ వృద్ధాశ్ర మాలు ఏర్పడి పరిస్థితి చక్కబడినా, పెద్దల బాగోగులు చూసే వారు తక్కువనే చెప్పాలి. ఎగువ మధ్యతరగతి, సంపన్న కుటుంబాలకు చెందిన అనేకులు మగ, ఆడ ఎవ్వరైనా ఎదుర్కొనే సమస్య ఏకాకి జీవితం.

ఈమధ్య మనదేశంలో ఎందరో వృద్ధులు 'ఏకాకుల మయ్యాం' సొంతవాళ్ళుండీ పట్టించుకోవట్లేదు అని వాపోతున్నది ఎక్కువ మందే! దేశ జనాభాలో 2.7 కోట్ల మంది వృద్ధులు అస్వస్థతతో కాలాన్ని గడుపుతుంటే, అందునా పట్టణాలకే పరిమితమైన వృద్ధ మహిళలు అరవై నాలుగు శాతం మంది నిత్యం నానా అగచాట్లూ పడు తున్నారు.

నిజం నిర్భయంగా మాట్లాడాలనంటే పెద్దలు అగౌ రవం, నిర్లక్ష్యం, వేధింపులు, మాటపడటం, అవమానాల పుణ్యామా అని ముసలితనం ఒక వ్యాధిగా మార్చేస్తున్న దని పరిశీలకులు అంటున్నారు. ఈ స్థితి కోకిల వంటి వారికి భావిలో రాదనడానికి వీల్లేదు. ఆమె అమృతం తాగి ఆయువును పెంచుకున్నా పుట్టిన సంతానం కలతలు సృష్టించక మానరు. అనారోగాన్ని, వృద్ధాప్యాన్ని మనిషి జయించలేడని ఆమెకు ఇప్పట్లో తెలియకపోవచ్చు. కాలమే ఆమెకు అర్థమయ్యేలా బోధపరుస్తుంది.

ఆదివారం రోజు సిగరెట్ కాలుస్తూ ఆఫీసు ఫైళ్ళు పరిశీలిస్తున్న భర్త మనోజ్ కుమార్‌కి కోకిల టీ పెట్టి తీసు కొచ్చి ఇచ్చింది. భర్తతో సన్నాయి నొక్కులు నొక్కు తున్నట్లు "ఏవండీ మా నాన్నపోయి రెండేళ్ళయ్యింది కదా! మా అమ్మ ఒక్కత్తే మా ఊళ్ళో ఏఅ వస్థలు పడు తున్నదో, అత్తయ్యా రండనీ నాల్రోజులుండి వెళ్ళమని ఫోన్ చెయ్యండి. బాబిగాడు, మన వెంకటలక్ష్మి పదిహేను రోజుల్లో పండగసెలవులకు వస్తారు గదా! వాళ్ళతోబాటు తాను ఆనందంగా గడుపుతుంది'' అంది.

సిగరెట్ యాష్ ట్రేలో కుక్కేస్తూ మనోజ్ "అమ్మో మీ యమ్మే! మా నాన్నని భరించడం కష్టమనే నువ్వు ఆమెను తట్టుకోగలవా! పదిహేను ఎకరాల పొలం కొడుకులకు పంచిన మా నాన్నకు నువ్వేనాడూ వేణ్ణీళ్లైనా కాచిపెట్టలేదు. చన్నీళ్ళే పోసుకుంటూ ఎనభైమూడో ఏడులో పడ్డాడు. ఇక మీ అమ్మ సంగతి వేణ్ణీళ్ళు స్నానా నికి పెట్టకపోయినా, కూర తనకు నచ్చింది వండక పోయినా, బైట షికారుకెళ్ళేప్పుడు ఆటోకి డబ్బులు ఇవ్వక పోయినా నన్ను నానా యాగీ చేస్తుంది. వద్దు మహాప్రభో! వద్దు'' అని దణ్ణంపెట్టాడు.

"అలాగంటారేవిటండీ! నన్ను కనిపెంచి పోషించిన తల్లండీ ఆమె. పిల్ల జమీందారిణిలా... ఎలా బ్రతికింది. దాని రోజులు బాగుండక మా నాన్న చనిపోతే ఇప్పుడు పలకరించే దిక్కులేక ఆ పల్లెటూళ్ళో అష్టకష్టాలూ పడు తోంది. తానొస్తే మన పిల్లల భవిష్యత్తు గురించి మంచి సలహాలిస్తుంది. ఒక్కసారి రమ్మని ఫోన్ చేద్దురూ!'' అంటూ బ్రతిమాలుతున్న ధోరణిలో కోకిల భర్తను అడిగింది.

"పొరపాటున కూడా ఆమెను రమ్మని ఫోన్ చెయ్యను. నీకంతగా పిలిపించుకోవాలనంటే నువ్వే చెయ్యి. మా నాన్నగారిని సరిగ్గా చూడకుండా ఎన్ని బాధలు పెడు తున్నావు. ఈ ఇల్లు ఆయనిచ్చిన డబ్బుతో కట్టింది. నీ వంటిమీద నగలు ఆయనిచ్చిన పంటసొమ్ముతో చేయించినవి. ఇప్పుడు ఆయన పాత చుట్టమైపోయారు. రెండోసారి టీ కావాలని అడిగితే ఇప్పుడు తీరిక లేదం టావు. కాస్సేపు ఆగమంటావు. నీతో ఆయన నేటికీ ఎన్ని అగచాట్లు పడుతున్నారు చెప్పు'' అన్నాడు.

కోకిలకు భర్తమీద లోలోపల అసహనం పెరిగిపో తోంది. చికాకుతో "మీకు చెప్పుకునేకన్నా ఆ గోడకైనా చెప్పుకుంటే ప్రయోజనం'' అంది.

"ఆ పనిమీదుండు'' అన్నాడు పెళ్ళానికి వినిపించీ వినిపించనట్లు మనోజ్.

❖ ❖ ❖

సీతమ్మ పెరట్లో కాలు జారి పడిపోయిందని, మోకాలి చిప్పకి కొద్దిగా దెబ్బ తగిలిందని బేండేజ్ వేసి, ఎక్సర్‌సైజ్

చేయిస్తున్నట్టు వాసుదేవరావుతో ఆమె మనవడు కనిపించి వాళ్ళ నాన్నమ్మ పరిస్థితి చెప్పాడు. మానవతా దృక్పథంతో పడుతూ లేస్తూ వాసుదేవరావు ఆమెను చూసొద్దామని ఆ కుర్రాడితో కూడా బయల్దేరాడు. తీరా ఆమె ఇంటికెళ్ళే టప్పటికి చేతిలో సపోర్టింగ్ స్టిక్ పట్టుకుని నడుస్తూ అడుగులు నెమ్మదిగా వేస్తూ కనిపించింది సీతమ్మ.

పింకీగాడు వాళ్ళ నాన్నమ్మతో వాసుదేవరావుని చూపిస్తూ "నానమ్మా! మీ బాయ్ ఫ్రెండ్ గ్రాండ్‌పా నిన్ను చూద్దామని నీకు దెబ్బ తగిలిందని నేను చెబితే వచ్చారు" అన్నాడు.

"నా బాబు నాబాబే! నేనంటే నీకెంత ప్రేమరా! రండి బాబాయి గారూ! లోపలికి రండి మంచి తీర్థం తీసుకుంటారా!" అని అడిగింది సీతమ్మ వాసుదేవరావుని.

"వద్దు సీతమ్మా! పార్కులోంచి వస్తూ మీ మనవడు నన్ను చూసినట్టున్నాడు. విషయం సాంతం చెబితే ఉండబట్టలేక చూడ్డానికొచ్చా! పర్వాలేదు గదా!" అని అడిగాడు. ఆమె కోడలు ఆరోజు ఆఫీసుకు సెలవుపెట్టి ఇంటి దగ్గరే వుంది. గదిలోంచి వీక్లీ చదువుతూ అక్కడికి వచ్చింది. అత్తగారితో వేరెవరో మాట్లాడుతున్నట్లు గ్రహించి "ఆహా! మీక్కూడా యోగక్షేమాలు విచారించే మిత్రులు, బంధువులున్నారన్నమాట" అంది పెద్ద అరిందలా ఫోజెట్టి.

"అదేవిటే గీతా! నువ్వెంత ప్రజా సంబంధాల అధికారిగా ఉద్యోగం వెలగబెడ్తున్నంత మాత్రాన నీకే గాని మాకు మాత్రం మంచి చెడ్డలు చూసేవారు, విచారించే వారు ఉండకూడదా!" అంది. గీత ధోరణిని పరిశీలిస్తూ "ఏవిటో నా కోడలే అనుకున్నాను. ఈ అమ్మాయికీ గోరోజనం కాస్త ఎక్కువ!" అన్నాడు పైకే వాసుదేవరావు.

వెనుదిరిగి వెళ్ళబోతూ "వస్తానమ్మా సీతమ్మా! జాగ్రత్తగా వుండు. టైముకి మందులవీ వాడుతూండు. ఎముక విరగలేదు. అందుకు సంతోషించు. అదిగనక విరిగుంటే నీ పాట్లు కుక్కపాట్లే అయ్యేవి" అన్నాడు.

"బాబాయ్ రాక రాక మా ఇంటికి తొలిసారిగా వచ్చారు. టీ తాగి వెళ్దురుగాని ఉండండి" అని ఆపే ప్రయత్నం చేసింది.

గీత అక్కడికి వస్తూ సభ్యతతో "అత్తయ్యా మీరలా గుండి టీయేం పెడతారు. చిటికలో నేను పెట్టి తీసుకొస్తా! అన్నట్టు సార్ మీకు షుగర్ వెయ్యాలా! షుగర్ వెయ్యక్కర్లేదా" అంది.

వాసుదేవరావు నవ్వేస్తూ "అమ్మా! నాకీ వయస్సులో షుగర్ మాత్రం రాలేదు. బి.పి లైట్‌గా వుంది" అన్నాడు.

అన్నంత వేగంగా టీ తయారుచేసి తీసుకొచ్చి గీత వాసుదేవరావుకిచ్చింది. పింకూ పరిగెట్టుకుంటూ అక్కడికొచ్చాడు.

టీ తాగి కప్పు గీతకిస్తూ "ఒరేయ్ బాబూ! నీకు చాక్లెట్లు తేలేకపోయా! ఇంద ఈ యాభై రూపాయలతో ఏమన్నా కొనుక్కో!" అంటూ యాభై నోటు పింకూకి ఇవ్వబోయాడు. వాడు తీసుకోవాలా వద్దా అన్నట్లు తల్లి వైపు చూస్తే, తీసుకోమన్నట్లు సైగ చేస్తే తీసుకుని పింకూ లోనికి పరిగెట్టుకెళ్ళిపోయాడు. గీత కూడా లోనికి వెళ్ళిపోయింది.

"చూశారా బాబాయ్! మీ పరిస్థితీ ఇలాగే ఉందా మీ ఇంటి దగ్గర" అంది సీతమ్మ.

"ఏం చెప్పమంటావు సీతా! రెండు పూటలా ఆమె అన్నం పెట్టేదాకా అదే పనిగా ఎదురు చూస్తుండాలి. పైగా సుదీర్ఘ నిరీక్షణ నా వయసుకు మంచిది కాదు. వేళాపాళా వుండదు. పెట్టినా చల్లారిపోయిన, నిలువవున్న పదార్థాలు అన్నం, కూరలు పెడుతుంది. నోటికి హితవులేని తిండి.

---

## జీ వాంకురం

**జీ**వం అంకురించింది
వికసించింది - విస్తరించింది!
జీవం పుష్పించింది - ఫలించింది
మరో జీవాన్ని సృష్టించింది!
అయినా జీవనం అనిశ్చితం!
ఏ క్షణమైనా ఎదురుపడనుంది అంతం!
నేల కృంగవచ్చు - నీరు అందకపోవచ్చు
నిప్పు రగలవచ్చు - గాలి కూల్చవచ్చు!
ఆకాశం విరిగిపడవచ్చు!
ఏమైనా జరగవచ్చు!
అవును జీవనం అనిశ్చితం!
అవును జీవనం అనిశ్చితం!
ఏ క్షణమైనా ఎదురుపడనుంది అంతం!!
అయినా జీవం మళ్ళీ అంకురించింది-
ఎదిగి మరో జీవాన్ని సృష్టిస్తుంది!!

**బి.జనార్ధనరావు**

దేనిగురించైనా తిరగవేస్తే మీ పని మీరు చూసుకోండి అంటుంది. కూర బాగుండలేదంటే తింటే తినమని లేకుంటే పస్తులుండమంటుంది'' అన్నాడు వాసుదేవ రావు. అప్పటికే అతని కళ్ళు వర్షించే మేఘాల్లా సజలాలు అయ్యాయి. ''వస్తానమ్మా'' అంటూ తనదారిన తాను వెళ్ళిపోయాడు.

ఎప్పుడొచ్చిపడిందో కోకిల తల్లి చంపావతి. బహుశా వియ్యంకుడు వెళ్ళాక ఇటొచ్చినట్లుంది. వచ్చినప్ప ట్నుంచీ అల్లుడి ఇంటిని ప్రతీ అంగుళం పోలీసు కుక్కలా పరిశీలిస్తూనే ఉంది. మనోజ్ ఆఫీసుకు వెళ్తూ అత్తను చూసి మర్యాదపూర్వకంగా ముక్తసరిగా ''ఎప్పుడొ చ్చారు?'' అన్నాడు. ఎన్నాళ్ళుంటారని అడగాలను కున్నాడు. కాని పెళ్ళాం కోకిల నోటికి జడిసి ఆ మాట అడగలేకపోయాడు.

అత్తగారి డామినేటెడ్ నేచర్ తెలిసిన కారణంగా ''పిల్లలు సెలవులకొచ్చి వెళ్ళాక వచ్చారే! ముందొచ్చుంటే వాళ్ళకూ కాస్త కాలక్షేపం బాగా జరిగుండేది'' అన్నాడు మనోజ్ కుమార్. చంపావతి కూతుర్ని వేణ్ణీళ్ళు తోడమని ఆజ్ఞాపిం చింది. కోకిల నీళ్ళు తోడి బాత్రూంలో పెట్టాలే వెళ్ళు అంది. మళ్ళీ ఏదో అనుమానం వచ్చి ''అమ్మాయ్ మీ మావగారెక్కడా కనిపించట్లేదు ఎక్కడికెళ్ళాడేవిటి?'' అని అడిగింది.

మనోజ్ ఆఫీసుకు వెళ్ళిపోయాడని గ్రహించి కోకిల తల్లితో ధైర్యంగా ''ఎక్కడికెళ్ళడమేవిటి పిచ్చి ప్రశ్న. ఈ మహానగరంలో ఎన్ని రోడ్లున్నాయో అన్నీ తిరిగేస్తుం టాడు'' అంది.

స్నానం చేసి చంపావతి కూతురు గదిలోకెళ్ళి నీట్‌గా డ్రెస్ ఛేంజ్ చేసుకొని హాల్లోకొచ్చింది. కోకిల తల్లికి గ్లాసు నిండా హార్లిక్స్ కలిపి తీసుకొచ్చి ఇస్తూ ''నువ్వు మనిషివి మునుపటి కన్నా చిక్కి శల్యమైపోయావు. అసలు తిండి తింటున్నావో లేదో! జాగ్రత్త నీ ఆరోగ్యం'' అంది.

''నాకేంటి కోకిలా! శారీరకంగా ఎలా వున్నా మాన సికంగా నేనెప్పుడూ స్ట్రాంగ్‌గానే వున్నా'' అని టీ.వీ ముందు కూర్చుంటూ రిమోట్ నొక్కుతూ చిన్న పిల్లా డిలా ఆ ఛానలూ ఈ ఛానలూ మారుస్తూ కాలక్షేపం చేయసాగింది.

''ఊరు పొమ్మంటున్నా కాడు రమ్మంటున్నా ఈ ముసలివాళ్ళు జీవితాలమీద ఆశలు పెంచుకొని ఆరోగ్యం విషయంలో శ్రద్ధ వహించడం మనం ఎక్కువగా చూస్తు న్నాం'' అంది చంపావతి.

అప్పుడే గుమ్మంలోకి అడుగుపెడుతూ వాసుదేవ రావు ఆ మాటలు ఆలకించాడు. వియ్యపురాలేనని ''ఎవరిదీ కొత్త గొంతు. ఆ... ఇంకెవరిదయ్యుంటుంది కోకిల తల్లి చంపావతిదయ్యుంటుంది. వచ్చావా మా తల్లీ ముత్యాలమ్మా! ఇటుపై ఈ కొంపలో ఎన్ని అనర్థాలు జరుగుతాయో! నిప్పులేకుండా తగలెట్టేస్తుంది మహా సాధ్వి'' అని పైకే అనేశాడు. అతని మాటలు టీ.వీ సౌండ్ వల్ల వినిపించుకోలేదు. లేకపోతే గొడవకు నాంది జరిగి ఉండేది. మొహమాటానికి గట్టిగా ''చెల్లాయ్! వచ్చి ఎంత సేపయ్యిందేవిటి?'' అని అడిగాడు.

ఆమె నిర్లక్ష్యంగా ''మీరలా వెళ్ళారట. నేనిలా వచ్చా! ఎలాగున్నారేవిటి? బాగానే ఉండి వుంటారు. మీకేం అదృ ష్టవంతులు. నిక్షేపంలాంటి శరీరం మీది. పైగా మీవి మినపసున్ని తిన్న శరీరాలు'' అంది.

''ఆ...! ఏం శరీరాల్లే! నీకైతే ఇక్కడ కూతురు టైంకి టంక్షనుగా అన్నీ అమర్చిపెడుతుంది. మరి నా పరిస్థితి అందుకు విరుద్ధమే! ఎంత సంపాదించినా నా కొడుకుని నీ కూతురికి ధారాదత్తం చేశా! అందుకు పెద్దంతరం చిన్నంతరం చూడకుండా మాట్లాడుతుంది. నేనెదురు తిరిగితే నా కొడుకు బాధపడతాడనే ఒకే ఒక్క కారణంగా నేను అన్నింటినీ భరిస్తూ ఉన్నాను'' అన్నాడు.

అమ్మో ముసలాడు గుర్రుమీదున్నాడే ఇప్పుడు కావాలని కదపడం నా బుద్ధి తక్కువ అనుకుంది. తల్లి మావగారు మాట్లాడుకుంటున్న మాటలుకోకిల వినక పోలేదు. ఎందుకైనా మంచిది ఓపికపడితే మంచిదని ఊరకుండిపోయింది.

వాసుదేవరావుని గదిలోకి వెళ్ళనిచ్చి చంపావతి కూతు రితో ''వీడికి ఏ స్లోపాయిజన్ ఇంజక్షనన్నా చేయించి మెర్సీకిల్లింగు పేరుతో టపా కట్టించేయ్! లేకపోతే నీ సంసారం నిన్ను చేసుకోనివ్వడు ఇతగాడు'' అంది.

ఎలా వినబడిందో వాళ్ళ సంభాషణ వాసుదేవరావుకి గదిలోంచి వస్తూ ''అవునమ్మాయ్! ముందు మీ అమ్మకి స్లోపాయిజన్ ఇంజక్షన్ చేయించి, ఆ తర్వాత నాకు చేయించు. అప్పుడు మీ అమ్మ నా కొడుకింటికి తినడాని కొచ్చిన దరిద్రం తప్పుతుంది. తర్వాత నా దరిద్రం నీకు తప్పుతుంది. అప్పుడు అందరి కళ్ళూ చల్లబడతాయి. ఇంక నీకు ఎవరి అదుపాజ్ఞలూ ఉండవు. అప్పుడెంత కన్నా తెగించేస్తావు'' అన్నాడు నిర్మొహమాటంగా.

తల్లీ కూతుళ్ళు అక్కడుంటే ఒట్టు. ఇప్పుడు చెప్పండి మైడియర్ రీడర్స్ నేటి సమాజంలో మారాల్సింది పిల్లలం టారా! పెద్దలంటారా!? వృద్ధులంటారా! ఎవరు? ఎవరు? ఎవరు? ■